మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మాట్లాడుతున్న జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి మురళీకృష్ణ

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 18 : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగి తమ శక్తిని చాటాలని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో వీవోఏలు, సీసీలకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలను అందించాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా కృషి చేయాలన్నారు. స్త్రీనిధి రుణాల రికవరీలో మండలం చాలా వెనుకబడి ఉందన్నారు. త్వరితగతిన రుణాలను వసూలు చేసి గుర్తింపు తీసుకురావాలపి స్త్రీ నిధి ఆర్ఎం కిరణ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం జగదీశ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, సీసీలు దత్తు, రమేశ్, నారాయణ, సాయిలు, రషీద్, శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, స్త్రీనిధి మేనేజర్ అమల, ఆపరేటర్ రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ వలంటీర్ల ఎంపిక

ఎన్‌సీసీ వలంటీర్ల ఎంపికలో పాల్గొన్న ఎన్‌సీసీ సుబేదార్ గుర్జిత్‌సింగ్

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 18 : బాన్సువాడ మండలం, దేశాయిపేట్ గ్రామంలోని శ్రీరాంనారాయణ్‌ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మొదటి సారిగా ఎన్‌సీసీ వలంటీర్ల ఎంపికను నిర్వహించారు. 12వ బెటాలియన్ సుబేదార్ గుర్జిత్ సింగ్ ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎంపికలు నిర్వహించారు. మొత్తం 24 మందిని విద్యార్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఏఎన్వో తారాచంద్, అధ్యాపకులు విఠల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో కార్యవర్గాలు ఏర్పాటు

లింగంపేట, సెప్టెంబర్ 18 : లింగంపేట మండలం శెట్పల్లిసంగారెడ్డి, మాలపాటి గ్రామాల్లో బుధవారం సాయంత్రం భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గాలను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శెట్పల్లిసంగారెడ్డి గ్రామ సంఘం అధ్యక్షుడిగా బోల కిష్టయ్య, ఉపాధ్యక్షుడిగా నీల రవి కుమార్, కార్యదర్శిగా బాల్‌రాజ్, కోశాధికారిగా కోరబోయిన సాయిలును ఎన్నుకున్నట్లు తెలిపారు. మాలపాటి గ్రామ అధ్యక్షుడిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా కంపె రాజయ్య, కోశాధికారిగా రాజశేఖర్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి
- విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై అసంతృప్తి

తరగతి గదులను పరిశీలిస్తున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

బిచ్కుంద, సెప్టెంబర్ 18 : పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సిబ్బందికి సూచించారు. నమస్తే తెలంగాణలో 'గురుకుల విద్యార్థులకు విష జ్వరాలు' అనే శీర్షికన మంగళవారం ప్రచురితమైన కథనానికి బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి స్పందించారు. మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. తరగతి గదులు, డార్మెటరీ రూమ్ ఒకే దగ్గర ఉండడం, ఒకే గదిలో 37 మంది విద్యార్థులు పడుకోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. గదుల్లో ఫ్యాన్లు లేకపోవడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వారికి కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వంట గది, స్టోర్ రూమ్ పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లు శుభ్రపరుస్తుండడం చూసి మేము వస్తేనే శుభ్ర పరుస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల తలుపులు విరిగి ఉండడం చూసి వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, లేనిచో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనాల తనిఖీ

బాన్సువాడ, సెప్టెంబర్ 18 : బాన్సువాడ, బీర్కూర్ మండలాల్లో జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కవిత సిబ్బందితో కలిసి బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఎనిమిది వేల వాహనాలు ట్యాక్స్ చెల్లించలేదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని తెలిపారు. బాన్సువాడ, బీర్కూర్ మండలాల్లో కలిసి ఆరు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె వెంట సిబ్బంది గంగాధర్ ఉన్నారు.

నేడు అఖిల పక్ష నాయకుల సమావేశం

లింగంపేట, సెప్టెంబర్ 18 : లింగంపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం అఖిల పక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో నరేశ్ బుధవారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఆయా పార్టీ నాయకుల సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండలంలోని ఆయా పంచాయతీలకు సంబంధించి ఓటరు జాబితా కార్యాలయంలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సమావేశానికి ఆయా పార్టీ నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 18 : ఎల్లారెడ్డిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే చెప్పడానికి అన్ని పార్టీల నాయకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో లక్ష్మి తెలిపారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరై సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు.

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 18 : స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న సందర్భంగా 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే ఓటరు జాబితాను ప్రదర్శించారని, వాటిని పరిశీలించి ఏమైనా మార్పులు ఉంటే వెంటనే తెలుపాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

భిక్కనూరు, సెప్టెంబర్ 18 : రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుధాకర్‌గౌడ్‌ను భిక్కనూరు మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి. దోమకొండ మాజీ జడ్పీటీసీ తిర్మల్ గౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య, లలిత, యాలాద్రి, నారాయణ, సునీత, సరిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బీబీపేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

బాన్సువాడ రూరల్/బీబీపేట్/నాగిరెడ్డిపేట/రాజంపేట్, సెప్టెంబర్ 18 : స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చిన్న రాంపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఎంపీడీవో బషీరుద్దీన్ పాఠశాలను సందర్శించి చేపడుతున్న కార్యక్రమాలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పచ్చదనం, పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలను గ్రామాల్లో చేపడుతున్నామని తెలిపారు. ఆయన వెంట ఎంపీవో సత్యనారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేశ్, ఉపాధ్యాయులు నక్క ప్రవీణ్, రమణ తదితరులు ఉన్నారు. బీబీపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థినులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఎంపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కలసి విద్యార్థులకు వ్యాసరచన, ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్రతిజ్ఞ చేశారు.

నాగిరెడ్డిపేట మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో పచ్చదనం-పరిశుభ్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. మండలంలోని బంజారా ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, ఉపాధ్యాయురాలు, పంచాయతీ సిబ్బది ఉన్నారు. రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, పారిశుద్ధ్యంపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రాజేందర్, రేఖ, పల్లవి, వీవోఏ స్వరూప, కారోబార్ మొగులయ్య పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో సిట్టింగ్ చేస్తే కఠిన చర్యలు

మాందాపూర్‌లో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, పోలీస్ సిబ్బంది

బీబీపేట్, సెప్టెంబర్ 18 : మండలంలోని మాందాపూర్ గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, కానిస్టేబుళ్లు రంజిత్‌గౌడ్, నరేశ్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. మాందాపూర్ గ్రామానికి వచ్చి పల్లె ప్రకృతి వనం వద్ద పెట్రోలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులు సిట్టింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఓజోన్ పొరను కాపాడుకోవాలి

పోస్టర్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 18 : ఓజోన్ పొరను కాపాడుకుంటేనే మానవులకు మనుగడ ఉంటుందని ఎల్లారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధ వారం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ మేకింగ్ కాంపిటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ రకాలుగా కాలుష్యాలు పెరుగుతున్నందున ఓజోన్ పొరకు ప్రమాదం ఏర్పడుతున్నదని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పోస్టర్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్, శంకరయ్య, అరుణ్ కుమార్, శశిధర్, చంద్రకాంత్, కిరణ్ కుమార్, దశరథ్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

చురుగ్గా కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు

మొగులాన్‌పల్లి వద్ద కొనసాగుతున్న విస్తరణ పనులు

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 18 : హైదరాబాద్-మెదక్-బోధన్ జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట, మొగులాన్‌పల్లి, తిర్మలాపూర్ గ్రామాల వద్ద కల్వర్టు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. రోడ్డు మధ్య నుంచి ఇరువైపులా 50 ఫీట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. హైదరాబాద్ నుంచి బోధన్ వరకు రెండు ప్యాకేజీలుగా విభజించి దాదాపు రూ.900 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PASSPORT LOST

★I, MUSIRIGALLA SHIVA RAJ S/o.MUSIRIGALLA LAXMAN, R/o. H.No.2-95, Dharpally (Mdl), Nizamabad (Dist). నా యొక్క పాస్‌పోర్ట్ నెం. N2183013 గలది. ఇంటి నుండి కొత్త బస్టాండ్‌కి బైక్ పై వెళ్ళేదారిలో మార్గమధ్యలోఎక్కడో పోయినది. ఎవరికైన దొరికినచో సం॥ 91008 76644.
NTZ-340289

వెంటనే కావలెను

★అనఘా లక్ష్మి షాపింగ్‌మాల్‌లో పర్మనెంట్‌గా పనిచేయుటకు 1) సూపర్వైజర్స్ (M/F) అర్హత: డిగ్రీ, 2) అనుభవం గల ఎలక్ట్రీషియన్ అర్హత: (డిప్లమా ఎలక్ట్రికల్) & 3) కంప్యూటర్ ఆపరేటర్ (M/F) అర్హత: ఇంటర్/డిగ్రీ, ఆసక్తి గలవారు వెంటనే ID ప్రూఫ్, ఫోటోతో నేరుగా సంప్ర॥: అనఘా షాపింగ్ మాల్, R.P రోడ్, NZB.
NTZ-334454

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 9182777590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆర్డీవోకు పుస్తకం అందజేత

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 18 : ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభకర్‌కు బుధవారం దేవ ప్రవక్త జీవిత చరిత్ర పుస్తకాన్ని పలువురు రాజకీయ నాయకులు కలిసి అందజేశారు. మానవ జీవన శైలి గురించి ఇస్లామిక్ కాలర్ ప్రొఫెసర్ మహ్మద్ తాహరుల్ ఖాద్రీ రచించిన పుస్తకాన్ని ఎల్లారెడ్డికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు కలిసి అందజేశారు.

ధాన్యం లారీ పట్టివేత

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 18 : బీర్కూర్‌లో అక్రమంగా ఎలాంటి ధ్రువీకరణ పత్రాలూ లేని వరి ధాన్యం లారీని మంగళవారం రాత్రి స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై రాజశేఖర్, డిప్యూటీ డీఎస్‌వో నర్సింగ్ రావు పంచనామా నిర్వహించి లారీని సీజ్ చేసి విచారణ చేపట్టామని వారు తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

భిక్కనూరు, సెప్టెంబర్ 18 : మహిళ విద్యావేత్తల సదస్సును విజయవంతం చేయాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ త్రివేణి అన్నారు. భిక్కనూరు సౌత్ క్యాంపస్‌లో మహిళా అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ షీలా సూర్యనారాయణతో సదస్సు ముఖ్య ఉద్దేశాలను వివరించారు. మహిళా విద్యావేత్తల సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకురాలు భాగ్యలక్ష్మి, అధ్యాపకులు వీరభద్రం, నారాయణ, యాలాద్రి, సునీత, రమాదేవి, ఇంద్రకరణ్‌రెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకరి బైండోవర్

రాజంపేట్, సెప్టెంబర్ 18 : ప్రజల అత్యవసర పరిస్థితుల నిమిత్తం పోలీసు శాఖ ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ 'డయల్ 100'ను మందుబాబులు దుర్వినియోగం చేస్తున్నారు. రాజంపేట మండలం ఆర్గొండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం తాగి డయల్ 100ను దుర్వినియోగం చేసినందుకు బైండోవర్ చేసినట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ఆకతాయి పనులతో నిజమైన బాధితులకు నష్టం జరుగుతుందని అన్నారు. పోలీసు సిబ్బంది విలువైన సమయాన్ని వృథా చేయకూడదని, అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భిక్కనూరు పీహెచ్‌సీ తనిఖీ

భిక్కనూరు, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనేషన్ అధికారి డాక్టర్ విద్యా బుధవారం తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలకు డాక్టర్ దివ్య, డాక్టర్ మనోజ్, సాధన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ, ఆరోగ్య విసరణాధికారి వెంకటరమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

ఇసుక క్వారీని పరిశీలిస్తున్న అధికారులు

బిచ్కుంద, నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 18 : అనుమలుతు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి హెచ్చరించారు. మండలంలోని ఖత్‌గావ్, హస్గుల్, గుండెనమ్లి, బీర్కుర్ మంజీర పరీవాహక ప్రాంతాల్లోని ఇసుక క్వారీలను మైనింగ్, రెవెన్యు, పోలీస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, నీటిపారుదల అధికారుల ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంజీరా పరీవాహక ప్రాంతాల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఫిర్యాదుల వస్తున్నాయని కలెక్టర్ ఆదేశానుసారం ఇసుక క్వారీలను పరిశీలించినట్లు తెలిపారు. వారి వెంట టీజీ ఎండీసీపీవో రవీందర్, డీఎస్పీ సత్యనారాయణ, తహసీల్దార్లు సురేశ్, శ్రీలత, ఎస్సై మోహనరెడ్డి, ఎంపీవో అబ్బాగౌడ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిజాంసాగర్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, సెప్టెంబర్ 18: నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి రెండువేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. దీంతో ప్రాజెక్టు ప్రధాన కాలువ (విద్యుత్ ఉత్పత్తి కేంద్రం) ద్వారా రెండువేల క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 1405.00 అడుగులు (17.802 టీఎంసీలు)కాగా, 1405.00 అడుగుల (17.802 టీఎంసీలు) నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రామారెడ్డి, సెప్టెంబర్ 18 : మండలంలోని అన్నారం, రామారెడ్డి పీహెచ్‌సీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు సబ్ సెంటర్లలో బుధవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. తల్లిదండ్రులకు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో రెండు పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ సురేశ్, డాక్టర్ మానస, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు ఉమ, జ్యోతి, వైద్య సిబ్బంది. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అన్నారంలో విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

సిద్ధరామేశ్వరనగర్ జీపీ సందర్శన

భిక్కనూరు, సెప్టెంబర్ 18 : మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామాన్ని డీఎల్పీవో శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. గ్రామ శివారులో ఉన్న కంపోస్ట్ షెడ్డును పరిశీలించారు. తడిపొడి చెత్తను ఎరువుగా మార్చి రైతులకు విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

నిజాంసాగర్, సెప్టెంబర్ 18 : నిజాంసాగర్ మండలం అచ్చంపేట కాంప్లెక్స్ పరిధిలోని చిన్నారేపల్లి, బ్రాహ్మణపల్లి, వెలగనూరు పాఠశాలలను మండల ఎడ్యుకేషన్ నోడల్ అధికారి తిరుపతిరెడ్డి బుధవారం సందర్శించారు. పాఠశాలల్లోని బేస్ లైన్ టెస్ట్, ఎఫ్వై-1 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను ఆయన పరిశీలించారు.

ఎయిడ్స్‌పై అవగాహన

అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

బీబీపేట్, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని తిమ్మయ్యగారి సుశీల-నారాయణరెడ్డి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థులకు జిల్లా దవాఖాన ఐసీటీసీ కౌన్సిలర్ మేక నాగరాజ్ ఎయిడ్స్‌పై బుధవారం అవగాహన కల్పించారు. హెచ్ఐవీ ఎలా వస్తుంది, వచ్చిన వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు విశ్వమోహన్, వైఆర్‌జీ కేర్ లింక వర్కర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

బాన్సువాడ/బీబీపేట్/ఎల్లారెడ్డి/లింగంపేట, సెప్టెంబర్ 18 : బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడలో బుధవారం సాయం త్రం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్ మీదుగా శోభాయాత్ర కొనసాగి కల్కి చెరువు వరకు చేరుకున్నాయి. నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పట్టణ సీఐ కృష్ణ ఆధ్వర్యం లో బందోబస్తు నిర్వహించారు. కల్కి చెరువు వద్ద ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ వర ప్రసాద్, గిర్దావరి అశోక్, మున్సిపల్ పాలక వర్గ సభ్యులు పరిశీలించారు.

బీబీపేట్ మండలంలో..

బీబీపేటతోపాటు యాడారం, జనగామ తదితర గ్రామా ల్లో బుధవారం వినాయకులను ప్రధాన వీధుల గుండా నృత్యాలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం సమీపం లో ఉన్న చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి పట్టణంలోని అన్ని ప్రాంతాల నుంచి మంగళ వారం రాత్రి బయల్దేరిన నిమజ్జన శోభాయాత్ర బుధవారం సాయంత్రం ప్రశాంతంగా ముగిసింది. ఎల్లారెడ్డి పెద్ద చెరువులో గణపతులను నిమజ్జనం చేశారు. పోలీసుల బందోబస్తు, మున్సిపాలిటి, ట్రాన్స్‌కో, రెవెన్యూ అధికారుల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. లింగంపేట మండలంలోని పోల్కంపేట, భవానీపేట గ్రామాల్లో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. బుధవారం సాయంత్రం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

రూ.42 వేలకు లడ్డూ వేలం

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 18 : మండలంలోని అల్మాజీపూర్ గ్రామంలో మంగళ వారం రాత్రి వినాయకుని లడ్డూకు వేలం ప